నేటి దినపత్రిక
సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
సోమవారం 27, నవంబర్ 2023



## ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీస్ కవాతు




3 లో..

# అభివృద్ధి మంత్రం...గ్యారంటీ తంత్రం

-జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం
-మరి ఓటర్ల తీర్పు ఎవ్వరికో..

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్25, మేజర్ న్యూస్ (సూర్య):**
పోలింగ్ కు 4 రోజులగడువు ఉండగా అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశాయి. 10 ఏళ్ల లో నియోజకవర్గంలో జరిగినఅభివృద్ధిని ప్రచార అస్త్రంగా వాడుకుంటూ బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికివెళుతున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించిన విజయభేరి సభలో ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.




2 లో..

## మావోయిస్టు యాక్షన్ టీం సంచారం .. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



2 లో..

అసాంఘిక శక్తులకు ఎవరు ఆశ్రయం కల్పించవద్దు
జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

# ములుగులో పేపర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తాం..

- సీఎం కేసీఆర్ వేలకోట్లు అవినీతికి పాల్పడ్డాడు..
-సమ్మక్క, సారలమ్మల ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తాం
-కాంగ్రెస్ కు ఓటేస్తే జంపింగ్ లతో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుంది
-ఏజెన్సీలోని గిరిజనేతలందరికీ ౧ న్యాయం చేస్తాం
-బీగిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసి లక్ష కోట్లు కేటాయించిన ఘనత మాది
-కేంద్ర హెూం శాఖా మంత్రి, బీజేపీ నేత అమిత్ షా
-ములుగులో బీజేపీ విజయ సంకల్ప సభ విజయవంతం



2 లో..

**ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 26 (మేజర్ న్యూస్)**
ములుగు బీజేపీ అభ్యర్థి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ ను గెలిపిస్తే పేపర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని, బిల్ట్ ను పునరుద్ధరిస్తామని కేంద్ర హెూం శాఖా మంత్రి, బీజేపీ స్టార్ క్యాంపెయినర్ అమిత్ షా స్పష్టం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలోని ఆదివాసీ, గిరిజనుల అభివద్ధి కోసం కృషి చేస్తుంటే తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన వారి అభివద్ధిని పాతాళంలోకి నెట్టివేసిందని, ప్రాజెక్టులు, పథకాల పేరుతో వేలకోట్లు అవినీతికి పాల్పడి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని తీవ్ర విమర్శలు చేశారు.

# అభివృద్ధి మంత్రం....గ్యారంటీ తంత్రం

**' బిఆర్ఎస్ అభివృద్ధి మంత్రం....**

అధికార బీఆర్ఎస్ పార్టీ గడిచిన పది సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి వివరిస్తూ ఓట్లు అడుగుతు న్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు.రైతు బీమా, ఆసరా పింఛన్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మొదలైన పథకాలతో పాటు జిల్లాకేంద్రంలో మెడికల్ కాలేజీల ఏర్పాటు ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ ను,అలాగే డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డియస్ రెడ్యానాయక్ లను గెలిపించాలని,బీఆర్ ఎస్ కార్యకర్తలుఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. మానుకోట నియోజకవర్గం లో మెడికల్,ఇంజనీరింగ్, హార్టికల్చర్,300ల పడకల ఆస్పత్రి ఏర్పాటు,పట్టణ అభివృద్ధి జరిగిందని, డోర్నకల్ నియోజకవర్గ స్థాయిలో , సాగునీరు, రిజర్వాయర్ నిర్మాణం, మోడల్ మార్కెట్, స్కూల్, కస్తూరిబాయి, మైనార్టీ గురుకులలు పాఠశాలల ఏర్పాటు, రైతు వేదికలు, కొత్త మండలాలు, కొత్త గ్రామపంచాయతీల ఏర్పాట్లు,సంక్షేమ, అభివృద్ధి పథకాలను బూతు కమిటీల ద్వారా గడపగడప తిరుగుతూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ తంత్రం....

మహబూబాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.మురళి నాయక్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.రాంచంద్రు నాయక్ లు పోటీ చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారం లోకి వస్తే ఇటీవల ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను చేస్తామని హామీ ఇస్తూ ఇంటింటా గడపగడప ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన పోవాలని సామాన్యుడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి మురళి నాయక్ ను,డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంచంద్రు నాయక్ లను గెలిపించాలని ఆయా నియోజక వర్గాల్లో ఓటర్లను కోరుతున్నారు.మహాలక్ష్మి చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి,రైతు భరోసా పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటు అడుగుతున్నారు. దీనికి తోడు రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని సామాన్యుడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటూ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు.ఆయా నియోజక వర్గాల్లోని మండల కేంద్రాల తో పాటు గ్రామాలలో ఇటు కాంగ్రెస్ అటు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోటాపోటీ గా గ్రామాల ముఖ్య నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.ఆయా పార్టీలల్లో చేరికలు ముమ్మరం గా జరుగుతున్నాయి.

ఓటర్ల తీర్పు ఎవ్వరికో...

మానుకోట జిల్లా లో మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలు ఉన్నాయి. బీఆర్ఎస్,కాంగ్రెస్ మధ్య పోటాపోటీ ప్రచారం నిర్వహిస్తున్నారు.డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్,మంత్రి హరీష్ రావు, కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లు భారీ బహిరంగ సభలకు ప్రజలు భారీగానే హాజరయ్యారు. కొంత మంది ప్రజలు ఏ పార్టీ సభల కైనా ఉత్సాహంగా హాజరౌతున్నారు.అసెంబ్లీ ఎన్నికలలో ఓటరు ఎటు సైడ్ ఓటేస్తే అటు పార్టీ అభ్యర్థుల డిసైడ్ కానుంది.డిసెంబర్ 3న వచ్చే ఫలితాల్లో ఓటర్ల తీర్పును వేచి చూడాల్సిందే.

# మావోయిస్టు యాక్షన్ టీం సంచారం .. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 26 (మేజర్ న్యూస్)**

చత్తీస్గఢ్ దండకారణ్యం నుండి ఎన్నిక ప్రక్రియకు భంగం కలిగించే దిశగా ములుగు జిల్లాలోకి మావోయిస్టు యాక్షన్ టీం వచ్చిందని, కనిపిస్తే సమాచారం అందించి ఆ సభ్యులను పట్టించాలని ఎస్పి ములుగు గౌష్ ఆలం పిలుపునిచ్చారు. ములుగు లో వివిధ మండల కేంద్రాలలో మావోయిస్టు యాక్షన్ టీం వివరాలను ఫోటోలతో ఆదివారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) రాబోయే అసెంబ్లీ ఎన్నికలు బహిష్కరించాలని ప్రకటన విడుదల చేశారని అలాంటి వాటిని ప్రజలు పట్టించుకోవద్దన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అందుకుగాను పూర్తి బందోబస్తును పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందని తెలియచేసారు. మావోయిస్టు పార్టీ తమ వ్యూహాలను అమలు చేయడానికి, కుంజం ఇడుమల్ అలియాస్ మహేందర్, కొవ్వాసి గంగ అలియాస్ మహేష్, ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్, వెట్టి దేవ అలియాస్ బాలు, పొట్టం అడుమ అలియాస్ సంజు అలియాస్ సంజీవ్, వెట్టి లక్మ అలియాస్ కల్లులతో ప్రత్యేక యాక్షన్ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిసిందన్నారు. ఇటీవల ఈ యాక్షన్ టీమ్ తెలంగాణ సరిహద్దులను దాటి ములుగు ఏరియాలోకి ప్రవేశించిందని వివరించారు.

# ములుగులో పేపర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తాం..

ములుగులోని సాధన హైస్కూల్ వద్ద ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన పార్టీ అభ్యర్థి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ ఆధ్వర్యంలో సకల జనుల విజయ సంకల్ప సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివాసీ, గిరిజనుల అభివద్ధి పట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు చిత్తశుద్ధి లేదన్నారు. పథకాల పేరుతో వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన సీఎం కేసీఆర్ ను గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగులో మాట్లాడలేనందుకు ములుగు ప్రజలు క్షమించాలన్న అమిత్ షా, వనదేవతలు సమ్మక్క, సారలమ్మలు, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వరుల ఆశీర్వాదాలతో ములుగు గడ్డపై అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ములుగులో జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసి రూ.900ల కోట్లు మంజూరు చేస్తే భూమి కేటాయించలేని స్థితిలో బీఆర్ఎస్ సర్కారు ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే యూనివర్సిటీ పనులు ఆగిపోతాయన్నారు. డాక్టర్ ప్రహ్లాద్ ను గెలిపిస్తే అదనంగా 300ల కోట్లు కేటాయిస్తామని కేంద్ర హెూమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. యూనివర్సిటీ ఏర్పడితే గిరిజన, ఆదివాసీ పేద విద్యార్థులకు మేలు జరుగుతుందనే కారణంతోనే అడుగులు పడకుండా చూస్తున్నారన్నారు. మేడారంకు జాతీయ హెూదా కల్పిస్తాం త్వరలోనే శుభవార్త వింటారని హామీ ఇచ్చారు. జాతీయ స్థాయిలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుచేశామని, గిరిజనుల ద్వారా సేకరిస్తున్న ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చి వారి ఆర్థిక ప్రమాణాలను



మెరుగుపరుస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ పేద విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్స్ఇస్తుంటే సీఎం కేసీఆర్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. దేశ్ కి నేతా మాజీ ప్రధాని ఏబీ వాజ్ పేయీ గిరిజనుల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. 2013-14 ముందు వరకు ప్రధాని మోదీ పదవి చేపట్టే వరకు కాంగ్రెస్ హయాంలో 24వేల కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయిస్తే, మోదీ వచ్చాక రూ.లక్ష కోట్లు చేసి ట్రైబల్స్ అభివద్ధికి కషి చేస్తున్నారు. దేశవ్యాప్తంగా 7480ఏకోపాధ్యాయ పాఠశాలలు ఏర్పాటు చేశామని, 50లక్షల మందికి ఇండ్లు ఇచ్చామని, మరుగుదొడ్లు కట్టించామని స్పష్టం చేశారు. రైతులకు ప్రతీ ఏటా దేశవ్యాప్తంగా 6 వేల రూపాయలు అందజేస్తున్నామన్న అమిత్ షా బీజేపీని గెలిపిస్తే రూ.12వేలు ఖాతాల్లో వేస్తామని పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే పేపర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ ఓవైసీ నేతలకు భయపడుతున్నాడని, తాము సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని జరిపితీరుతామన్నారు. కాంగ్రెస్ కు ఓటేస్తే బీఆర్ఎస్ లోకి జంప్ అయ్యి మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందన్నారు. మిషన్ కాకతీయలో రూ.22వేల కోట్ల రూపాయలు, ఔటర్ రింగ్ రోడ్డు మియాపూర్ భూముల వేలంలో వేలకోట్ల అవినీతి జరిగిందని, కాళేశ్వరంలోనే కేసీఆర్ ప్రభుత్వం రూ.40వేల కోట్ల అవినీతి చేశారన్నారు. అయోధ్య రామమందిర దర్శనానికి జనవరి 22, 2024న బీజేపీ మీకు ఉచిత దర్శనాన్ని కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర క%--%ష్ణవేణి నాయక్, జిల్లా ఇన్చార్జి వెంకట రమణారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి నరోత్తంరెడ్డి, అభ్యర్థి ప్రహ్లాద్ సోదరి పద్మ, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, బీజేపీ రాష్ట్ర నాయకులు సూరపనేని వెంకటసురేష్, భూక్య రాజు నాయక్, భూక్య జవహర్ లాల్, వాంకుడోతు స్వరూప, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, గాజుల కష్ణ, యువమోర్చ అధ్యక్షుడు కొత్త సురేందర్, జిల్లా అధికార ప్రతినిధి డి.వాసుదేవరెడ్డి, మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్, గట్ల శ్రీనివాస్ రెడ్డి, గట్టు మహేందర్, కె.కుటుంబరావు, డాక్టర్ ప్రహ్లాద్తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో వ్యక్తి మృతి



నల్లబెల్లి మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన నాన్నబోయిన శీను గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆదివారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి వెళ్లగా ఆరోగ్యం క్షీణించి ఆదివారం మధ్యాహ్నం మృతి చెందాడు మృతునికి భార్య కూతురు కుమారుడు ఉన్నారు మృతిని కుటుంబాన్ని బీ ఆర్ ఎస్ నాయకులు పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు

# రేవూరి గెలుపు కోసం రేవూరి కుమార్తె ఇంటింటి ప్రచారం



సంగెం:నవంబర్ 26, మేజర్ న్యూస్(సూర్య): పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి గెలుపుకై ఆదివారం ఆయన కుమార్తె రేవూరి సునీత రెడ్డి మండలంలోని తీగరాజుపల్లి, సొమ్లతండ, పుటాన్ తండ, దస్రు తండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా సునిత రెడ్డికి మహిళలు హారతులు పడుతూ తిలకం దిద్దారు. గడప గడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి రేవూరి ప్రకాష్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం పట్ల విద్యార్థులలకు అవగాహన

**రాయపర్తి (మేజర్ న్యూస్ సూర్య) నవంబర్ 26**

జె.డి జాయిన్ ఫర్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిబిఐ మాజీ జెడి వి.వి లక్ష్మీనారాయణ సూచనతో నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేసి వారి చేత వివిధ రకాల కూరగాయల మొక్కలు నాటించి వాటి బాధ్యతను వారికి అప్పజెప్పడం జరిగింది. ఈ సందర్భంగా జె.డి జాయిన్ ఫర్ డెవలప్మెంట్ ఫౌండేషన్ వరంగల్ కన్వీనర్ గుడెల్లి శివప్రసాద్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేయడం ప్రస్తుత సమాజంలో ఆవశ్యకమని భావించినటువంటి వి.వి లక్ష్మీనారాయణ సూచనతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటశాల స్పెషల్ ఆఫీసర్ కవిత , పాఠశాల ఉపాధ్యాయ బృందం, జె.డి ఫౌండేషన్ వరంగల్ శాఖ కన్వీనర్ గుడెల్లి శివప్రసాద్ , ఫౌండేషన్ సభ్యులు శ్రీ దిలీప్ కుమార్ , రాజశేఖర్ పాల్గొన్నారు.



# బారసాకి ముక్తకంఠంతోభరోసా ఇస్తున్న కుల సంఘాలు



ఇంటింటి ప్రచారంలో మార్మోగుతున్న గులాబీ దళం నెల్లికుదురు నవంబర్ 26 మేజర్ న్యూస్(సూర్య) బారాస పార్టీకి ఎన్నికల ప్రచార నిమిత్తం యాదవులతో పాటువివిధ కుల సంఘాలు గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో భరోసా ఇస్తున్నారని ఎంపీటీసీ బత్తిని అనిల్ గౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీటీసీ అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లిన ముఖ్యమంత్రి కేసీఆర్ తన సొంత కొడుకుల అనేక సంక్షేమ పథకాలుప్రవేశపెట్టి తెలంగాణ ప్రజలను సొంతవాళ్లను చూసుకుంటున్నారని అన్నారు.మీరు చెప్పిన చెప్పకపోయినా కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధినిపెంచుకుందామని అంటున్నారని అన్నారు.మహబూబాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బానోతు శంకర్ నాయక్ గత రెండుసార్లుఅత్యధిక మెజారిటీతో గెలుపొందారని,ఇందులోను నెల్లికుదురు ఎర్రబెల్లి గూడెం అత్యధిక మెజారిటీ ఇచ్చిన గ్రామాలనిఅన్నారు.ఈ ఎన్నికలలో కూడా అత్యధిక మెజారిటీతో శంకర్ నాయక్ ని మూడోసారి గెలిపిస్తామని ప్రజలు తమకే భరోసా కల్పిస్తున్నారని అన్నారు.గ్రామంలోని యాదవులు అందరూ ముక్తకంఠంతో ఏ పార్టీలు ఎన్ని మాయమాటలు చెప్పిన వినబోయేది లేదని శంకర్ నాయక్ ని గెలిపించేది మా బాధ్యత అంటూ విశ్వాసం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూముల శ్రీనివాస్ ముదిరాజ్,బొమ్మెర ఎల్లగౌడ్,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బొమ్మెర అనిల్,గాదె మదార్,ఈశ్వర్,గౌడ సంఘం గ్రామ ఉపాధ్యక్షులుపల్లె వెంకట్రాములు,కర్ర శ్రీనివాస రెడ్డి,గట్టిగొర్ల సింహాద్రి,సముద్రాల వెంకన్న, పబ్బోజు వెంకన్న,గుండెబోయిన వెంకన్న,తరాల వెంకన్న,కర్ర రవీందర్ రెడ్డి,జీలకర్ర దేవేందర్. నాగుల అమృతం .సాయి. మహేష,మోటాపోతుల వెంకన్న

# భారత దేశ పరిపాలన వ్యవస్థకు మూలం-భారత రాజ్యాంగం

**అన్ని చట్టాలకు అధిపతి రాజ్యాంగం.**
**హక్కులను తెలుసుకో అంధకారం వదులుకో.**
**స.హా రక్షణ చట్టం 2005 జిల్లా యూత్ ప్రెసిడెంట్ గాడిపల్లి గణేశ్ గౌడ్ లా విద్యార్థి.**



నర్సింహులపేట నవంబర్ 26 సూర్యా మేజర్ న్యూస్. ఆదివారం మండల కేంద్రానికి చెందిన గాడిపల్లీ గణేష్ గౌడ్ (లా విద్యార్థి) భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ పరిపాలన వ్యవస్థకు మూలం భారత రాజ్యాంగం. అన్ని చట్టాలకు అధిపతి రాజ్యాంగం, హక్కును తెలుసుకో అందాకారాన్ని వదులుకో సహ రక్షణ చట్టం యూత్ ప్రెసిడెంట్ గాడి పెల్లి గణేష్ లా విద్యార్థి. 26 నవంబర్ 1949లో భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభలో ఆమోదించడం జరిగిందినీ 26 జనవరి 1950 నాడు అమలులోకి వచ్చిందినీ నాటి నుండి రాజ్యాంగం ద్వారా దేశ పరిపాలన వ్యవస్థ కొనసాగుతూ ఉందినీ.భారత రాజ్యాంగాన్ని, భారత ప్రజలకు ఆర్థిక,సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం లభించేలా మరియు ప్రాథమిక హక్కులను సామాన్య ప్రజలకు అందించేలా రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు రాజ్యాంగాన్ని రచించారని.26 నవంబర్ ని రాజ్యాంగ దినోత్సవం గా అలాగే నేషనల్ లా డే గా కూడా పరిగనిస్తరునీ.భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరునికి స్వతంత్ర భారతదేశంలో జీవించడానికి సమాన హక్కులను కల్పించింది కావున త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా మీ ఓటు హక్కును వినియోగించి మంచి నాయకున్ని ఎన్నుకొని సమసమాజ నిర్మాణం చేయాలని రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కోరారు.

# దళితుల మధ్య చిచ్చు పెడుతున్న మతోన్మాది నరేంద్ర మోడీ

**-మందకృష్ణ మాదిగ చేసే పోరాటం మనువాదం మీద కాద**
**-ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్**



ఇనుగుర్తి నవంబర్ 26 మేజర్ న్యూస్( సూర్య): ఈరోజు మహబూబాబాద్ జిల్లా కు వచ్చేయుచున్న భారత ప్రధాని నరేంద్ర మోడీని మాలల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్ మాట్లాడుతూ మాల మహానాడు నాయకులు రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులునాయకులు కార్యకర్తలు మాల సోదరులు అందరం కలిసి నరేంద్ర మోడీని అడ్డుకొని ఎస్సీ వర్గీకరణ పై అతను చేస్తున్న నిరంకుశ పోరాటానికి వ్యతిరేకంగా పోరాడాలని అంతేకాకుండా దళితుల మధ్య చిచ్చు పెడుతున్న మతోన్మాది నరేంద్ర మోడీ అని వారికి దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ప్రలోభాలు పలికే ప్రధానమంత్రి బీసీగా ఉన్న రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని ఎందుకు తొలగించిందో చెప్పాలని వర్గాల కరణ విషయంలో మరొకసారి మాదిగ సోదరులు మోసపోవద్దని ఇలాంటి కమిటీలు ఎన్నో ఏసారని దళిత రాజ్యాధికారం రావాలంటే దళితులందరూ కలిసి ఉండాలని మతోన్మాదాలను ఎదుర్కోవాలని మందకృష్ణ మాదిగ చేసే పోరాటం మనువాదం మీద కాదని కేవలం తోటి సోదరులైన దళితుల ఐక్యతను ఆర్ఎస్ఎస్ భావజాలం గలిగిన బిజెపి ప్రతినిధి అయిన భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన అడుక్కోవాల్సిందిగా మాల మహానాడు తరపున మాల ప్రజా వేదిక తరపున మాలల ఐక్యవేదిక తరపున ప్రతి ఒక్క మాల సోదరుడు యొక్క కార్యక్రమాన్ని బహిష్కరించాలని నరేంద్ర మోడీకి నిరసన తెలియజేయాలని పిలుపునివ్వడం జరిగింది.

**ఆరు రోజుల్లో కాంగ్రెస్ వస్తుంది ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది**

# కోరం కనకయ్య

**గార్ల నవంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)**



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య పి ఎ సి ఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు కోరం కనకయ్యకు డప్పు వాయిద్యాల తో సాంప్రదాయక నృత్యాలతో కొలాటలతో హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దనియకుల రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లను ప్రజల కు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ ఆమోదం తెలిపి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ఇప్పుడు ఆరు గ్యారెంటీ లను కూడా తప్పకుండా నెరవేర్చుతుందని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి ఈనెల 30 వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మేజర్టి తో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు .ఈ రోడ్ షోలో సర్పంచ్ బన్సి లాల్ జడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి వైస్ ఎంపీపీ కట్ట బోయిన్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్ ఎంపీటీసీలు వెంకట్ లాల్ పసుపులేటి సుజాత రామారావు భూక్య నాగేశ్వరరావు అశోక్ రామ్ సింగ్ మెరుగు వినోద మండా రాము గౌడ్ జువ్వాజి శ్రీను యాకుబ్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీస్ కవాతు

**అపరిచిత వ్యక్తులతో జాగ్రతగా ఉండాలి**
**ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి.**
**ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి**



గంగారం మేజర్ న్యూస్ సూర్య నవంబర్ 26 : గంగారం మండలం లో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పోలీస్ జవాన్లు కవాతు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30 న జరగనున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు గంగారం ఎస్సై దిలీప్ అధ్వర్యంలో నేడు గంగారం మండలం లోని మడగుడా, గంగారం గ్రామాల్లో పోలీస్ లు, జవానులు వీధుల వెంట కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ మాట్లాడుతూ ప్రజలు ఎవరికీ భయపడకుండా ఓటు హక్కును వినియోగించుకావాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు, అపరిచిత కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుగా ఆకుల కొమురెల్లినియామకం



నెల్లికుదురు నవంబర్ 26మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుగా ఆకుల కొమురెల్లినినియమించినట్లు గ్రామపార్టీ అధ్యక్షులు రత్నపురపు యాకయ్య అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కొమురెల్లికి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులుగా నియామక పత్రాన్నిఅందజేశారు.అనంతరంమాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగించడానికి కార్యకర్తలందరూ సైనికుల్ల పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు.సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లపైప్రజలకు అర్థమయ్యే విధంగా పథకాలు తప్పనిసరిగా ఉంటాయని భరోసా కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వరిపెల్లి పూర్ణచందర్,గడ్డం అరుణ్ కుమార్,కిసాన్ మండల అధ్యక్షులుసలుగు పూర్ణచందర్,మండల ప్రధాన కార్యదర్శి గూగులోతు నరేష్,హెచ్ మల్లేష్,గ్రామ నాయకులుఆకుల నాగన్న,హెచ్ రవి,వార్డు సభ్యులు హెచ్ రంగస్వామి,మంచాల వెంకన్న,వరి పెల్లి ఉప్పలయ్య,ఆకుల నరసయ్య,బూర్గుల రజని కుమార్,సట్ల యాకయ్య,కట్నూరి భాను,భూతరాజు శ్రీను,డాక్టర్ వెంకటేశ్వర్లు,రత్నపురం భద్రయ్య,గణేష్, శ్రీకాంత్,వెంకన్న,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జనరల్ సెక్రెటరీగా వజ్జల ప్రకాష్

నెల్లికుదురు నవంబర్26 మేజర్ న్యూస్(సూర్య) బీజేవైఎం జనరల్ సెక్రటరీగా తనను నియమించినట్లు వజ్జల ప్రకాష్ తెలిపారు.ఆదివారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చందు రాజు యాదవ్ఆధ్వర్యంలో బీజేవైఎం జనరల్ సెక్రటరీగా వజ్జల ప్రకాష్ ని నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానుకోట గడ్డపై బిజెపి జెండా ఎగరవేయడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోబిజెపి మండల ఇంచార్జి నాను,దేవేందర్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్ గెలిపే లక్ష్యం




**ఆరు గ్యారంటీ లే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయి.**

ఇనుగుర్తి నవంబర్ 26 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రావుల మల్లేశం. ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ఆదివారం ప్రచార జోరు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టి చేతి గుర్తుపై ఓటు వేయాలని. బీ ఆర్ ఎస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మొద్దు అని కోరారు.సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందరికి సమానంగా అందిస్తామని అందరూ చెయ్యి గుర్తు మీద ఓటు వేసి మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ భూక్య మురళి నాయక్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ పార్టీ , కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు,మహిళలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య రసవత్తర పోరు

**కాంగ్రెస్ కంచుకోట ఇల్లందులో కాలర్ ఎగరేసేది ఎవరు ?**

**అసెంబ్లీ బరిలో అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అభ్యర్థులు**

**ఇల్లందులో రాజయోగం ఎవరిని వరిస్తుందో !**




గార్ల నవంబర్ 26 మేజర్ న్యూస్ ( సూర్య ) ఇల్లందు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య రసవత్తర పోరు సాగుతుంది కాంగ్రెస్ కంచుకోటగా ముద్రపడ్డ ఇల్లందులో కాలర్ ఎవరుఎగురవేస్తారో అన్న చర్చ సర్వత్ర ఆసక్తి రేపుతుంది.ఎన్నికలు దగ్గర పడుతుండడంతో గ్రామాల్లో ఏ చోట ఇద్దరు కలిసిన ఎవరు గెలుస్తారని మాటలు వినిపిస్తున్నాయి.అసెంబ్లీ బరిలో సర్వశక్తులు అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.ప్రజాదరణ నమ్ముకుని కాంగ్రెస్ క్యాడర్ ను నమ్ముకొని బి ఆర్ఎస్ నియోజకవర్గంలో ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. అయితే ఈమధ్య కొన్ని సర్వే సంస్థలు సర్వేలు నిర్వహించగా వాటి సర్వేల్లో వచ్చిన ఫలితాలు నిజమవుతాయా లేదా అనే విషయం పక్కన పెడితే అభ్యర్థుల గెలుపోటముల గురించి ప్రజల్లో చర్చ మొదలైంది అయితే ఈసారి గెలుపును ఛాలెంజ్ గా తీసుకున్న అభ్యర్థులు ప్రచారంలో చురుకుగా మరింత ముందుకు పోతున్నారు ప్రస్తుతం ఇల్లందు నియోజకవర్గంలో ఈ ఎన్నికలవేళ ఫలానా వారు గెలుస్తారని చెప్పలేని అస్పష్టత పరిస్థితి నెలకొని ఉంది. ఓటు వ్యర్థం కాకుండా గెలిచే అభ్యర్థికే ఓటు వేయాలనే విషయంలో ఓటర్లు తర్జనభర్జన పడుతున్నారు. ఓటర్లు తమ మనోగతాన్ని వెల్లడించడంలో దాటివేత వైఖరిని అవలంబిస్తున్నారు. ఈ క్రమంలో ఒక వైపు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నేతలు కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా? అప్పుడు ఎట్లుండే తెలంగాణ ఇప్పుడు ఎట్లా అయింది తెలంగాణ అంటూ ప్రజలను మచ్చిక చేసుకునే పనిలో ఉన్నారు. మరోవైపు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతుండడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు తనదే అనే ధీమాతో ఉన్నారు. బిజెపి బీఎస్పీ కమ్యూనిస్టు అలాగే స్వతంత్ర అభ్యర్థులు సైతం ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా ప్రచారం చేస్తూ ప్రజల వద్దకు వెళ్తున్నారు.అభ్యర్థులు తెల్లవారి నుండే గ్రామాల్లో మండలాల్లో పర్యటిస్తున్నారంటే పోటీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు ఏది ఏమైనా చివరకు ఈ నెల 30న జరిగే పోలింగ్ లో ఓటర్లు ఎవరిని ఆశీర్వదిస్తారో డిసెంబర్ 3న ఎవరికి పట్టం కట్టి గెలిపిస్తారో వేచి చూడాల్సిందే.

# ఘనంగా ఏకశిలా పాఠశాల నందు మాక్ ఎలక్షన్స్





అయినవోలు మేజర్ న్యూస్ సూర్య నవంబర్( 26 )ఉమ్మడి వరంగల్ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం హైవే పై ఉన్న ఏకశిలా పాఠశాల నందు శనివారం మాకు ఎలక్షన్స్ అనే కార్యక్రమాన్ని పాఠశాల అడ్మిన్ ఇంచార్జి బాబా మాస్టారు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భవిష్యత్తులో జరిగే అంశాలను ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రయోగాత్మకంగా పరిచయం చేస్తున్నందుకు పాఠశాల ఇన్చార్జి బాబా మాస్టారును ఉపాధ్యాయ సిబ్బందిని ఏకశిలా విద్యాసంస్థల అధినేత తిరుపతిరెడ్డి అభినందించడం జరిగింది ,చిన్న వయసులో ఇలాంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించడం వలన భవిష్యత్తులో క్రమశిక్షణ బాధ్యత పౌర విధులు సక్రమంగా నిర్వహించే యువతగా ఎదిగి దేశానికి సేవ చేసే అవకాశం ఉందని అన్నారు, సోషల్ డిపార్ట్మెంట్ పోలింగ్ జరుగుతున్న చోట వేసిన స్వస్తిక్ ఎలక్షన్ కమిషన్ సింబల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి సుమారు 2000 మంది విద్యార్థులు ఓటర్లుగా పాల్గొని పోటీ చేసిన ఐదు పార్టీల జనం పార్టీ నుండి మానిటర్ గుర్తుతో వంశీ ,మన పార్టీ ఫోటో గుర్తుతో పి సరియు, ప్రజా పార్టీ నుండి మైక్రోసాఫ్ట్ గుర్తుతో నందు ,పబ్లిక్ పార్టీ నుండి పుస్తకం గుర్తుతో శుశ్రా శరన్, సమాజ్వాది పార్టీ నుండి బంతి గుర్తుతో కే సంపత్ ,లతో వారికి నచ్చిన నాయకులను బారులు తీరి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మిన్ ఇంచార్జి బాబా వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టుడు పక్కా...

**ఎమ్మెల్యేగా శంకర్ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించండి...**

**స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**



కేసముద్రం, నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టుడు పక్కా.. మానుకోట గడ్డపై ఎమ్మెల్యేగా మూడవసారి శంకర్ నాయక్ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యం అని గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి మాట్లాడారు. ఎమ్మెల్యేగా శంకర్ నాయక్ ను మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలుపొందేందుకు పార్టీ శ్రేణులు శ్రమించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ లు,ఎంపీటీసీల గెలుపు సునాయాసం అవుతుందని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా పేద ప్రజల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని అన్నారు.గత పాలకులు రైతులను, వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తే సీఎం కేసీఆర్ నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో సాగు నీరు, విద్యుత్ లేక తెలంగాణ ఎడారిగా మారిందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ సాగునీరు, 24 గంటల నిరంతర విద్యుత్ తో పాటు పెట్టుబడి సాయం అందించి తెలంగాణను సస్యశ్యామలం చేశారన్నారు.నూతన జిల్లాలు,మండలాలు, తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు ఏర్పాటు చేశారని, దీంతోపాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు. విదేశాల నుంచి పెట్టుబడులను ఆహ్వానించి పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు అందించారని తెలిపారు. నిరు పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అండగా నిలిచారని రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందిస్తారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి శంకర్ నాయక్ ను మరోసారి గెలిపిస్తే మానుకోటను బంగారు కోటగా మారుస్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, వద్దిరాజు కిషన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు,ఆత్మ చైర్మన్ పోలేపల్లి నెహ్రూ రెడ్డి తో పాటు పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు బిగ్ షాక్

**మొండ్రాయి గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక**

సంగెం: నవంబర్ 26, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మొండ్రాయి గ్రామ సర్పంచ్ గూడ కుమార స్వామి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్ కి పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సంగెం మండలంలో చాలా మంది సర్పంచ్ లు మరియు ఎంపిటిసిలు మరియు ముఖ్య నాయకులు త్వరలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరబోతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి భయం పట్టుకుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుమ్మడి హరిబాబు, నరసింహ నాయక్, వడ్లకొండ వాసు, కేశవులు, కుమారస్వామి,శ్రీను,బాలరాజు, సంపత్ ,చిరంజీవి ,మడత శ్రీనివాస్, లింకలపల్లి రవి, రాజయ్య, సిద్ధు, సంపత్ ,కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై తెలంగాణ తల్లి దీక్ష...



**ముఖ్యమంత్రిగా కేసీఆర్ హైట్రిక్ కాయం...**
**-తూర్పులో నన్నపునేని నరేందర్ గెలుపే లక్ష్యంగా...**
**-వినూత్న రీతిలో గందె నవీన్ దీక్ష...**

వరంగల్ జిల్లా ప్రతినిది నవంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కెసిఆర్ నాయకత్వానా బంగారు తెలంగాణ ఆశయ సాధన దిశగా బిఆర్ఎస్ పార్టీ హైట్రిక్ సాధించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలని అలాగే విజన్ ఉన్ననాయకుడు యూత్ ఐకాన్ కేటీఆర్ మంత్రిగా బాధ్యతలు మరల చేపట్టాలనే ధ్యేయంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నన్నపునేని నరేందర్ భారీ మెజార్టీతో గెలిపించాలనే దృఢ సంకల్పంతో 28వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీలోని గణపతి నవరాత్రులు నిర్వహించే మండపంలో తెలంగాణ తల్లి చిత్రపటం ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ సాంప్రదాయాలకు అనుగుణంగా చుట్టూ బతుకమ్మలను పేర్చి దీక్షా హెూమాన్ని నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ గందె కల్పనా నవీన్. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుడు నీలం రాజ్ కిషోర్ చేతుల మీదుగా 21 మందితో తెలంగాణ తల్లి దీక్ష మాలలు వేయించడం జరిగింది. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీకి విధేయులుగా కెసిఆర్ కేటీఆర్ ఆదేశాల మేరకు తూర్పులో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు ఏ కార్యక్రమం చేపట్టినా తన సొంత ఖర్చుతో వినూత్న రీతిలో భారీ ఎత్తున ఆ కార్యక్రమాలను విజయవంతం చేయడం అలాగే ఏ కార్యక్రమమైనా వినూత్న రీతిలో ఆవిష్కరించడం ఒక గందె కల్పన నవీన్ కే సాధ్యమని ఈ సందర్భంగా కాలనీవాసులు కొనియాడారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు

**జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 26 (మేజర్ న్యూస్)

అసెంబ్లి ఎన్నికల కొరకు జిల్లాలో పనులు సజావుగా జరుగుతున్నాయని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఆదివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ తో కలసి, జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ములుగు జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఫామ్ 12 సమర్పించిన సిబ్బంది తమ ఓటు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం నిర్వహిస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ కొరకు సమర్దవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ములుగు జిల్లా కేంద్రం లోనీ సంక్షేమ భవనంలో పోస్టల్ బ్యాలెట్ బూత్ ఏర్పాటు చేయడం జరిగిందని, 27, 28 సోమవారం, మంగళవారం రెండు రోజులు కూడా ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల సౌకర్యార్థం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం కొనసాగుతుందని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారు 12 రకాల ఫోటో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించిన ఓటు హక్కు కల్పిస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లా ఓటర్లు ఇతర ప్రాంతాలలో ఫారం 12 సమర్పించిన వారు సమర్పించిన రిటర్నింగ్ అధికారి కార్యాలయ పరిధిలోనే ఓటు వేయనున్నరని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డిఓ కే. సత్యపాల్ రెడ్డి,తాహసిల్దార్ విజయభాస్కర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి

**రిటర్నింగ్ అధికారి అంకిత్.**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 26 (మేజర్ న్యూస్)

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని రిటర్నింగ్ అధికారి అంకిత్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు అందించిన శిక్షణా కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అంకిత్ మాట్లాడుతూ డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు కలెక్టరేట్ లో ములుగు అసెంబ్లీ నియోజకవర్గం నకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, ప్రతి కంట్రోల్ యూనిట్లో నమోదయిన మొత్తం ఓట్ల వివరాలు చూపించి, తరువాత అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు అందరికి స్పష్టంగా తెలిసేలా చూపించాలని, ఆ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో15 టేబుల్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని,3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని, అసెంబ్లీ నియోజకవర్గంలో 22 రౌండ్లు ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని, 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభ మవుతుందని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 5 ఈవిఎం లను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి, వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు చేయడం జరుగుతుందని అన్నారు. కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ప్రశాంతంగా వ్యవహరించాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికి ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత ఆ రౌండ్ లో ప్రతి అభ్యర్థికి వచ్చిన ఓట్ల వివరాలను రిటర్నింగ్ అధికారికి అందించాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన పోర్టల్ లో కూడా నమోదు చేయాలని, కంట్రోల్ యూనిట్లు ఓపెన్ కాని పక్షంలో రిటర్నింగ్ అధికారికి వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ట్రైనింగ్ నోడల్ అధికారి సుదర్శన్, ఈడిఎం దేవేందర్, కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.



# ములుగులో పేపర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి : హెూమంత్రిని కోరిన డాక్టర్ ప్రహ్లాద్



ములుగు జిల్లా మంగపేట మండలంలో ఉన్న బిల్ట్ కర్మాగారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మూసివేసిందని, దానిని తిరిగి పునరుద్ధరించాలని బీజేపీ అభ్యర్థి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ హెూమంత్రి అమిత్ షాను కోరారు. దీనికి స్పందించిన అమిత్ షా తప్పకుండా అభ్యర్థి గెలిస్తే పునరుద్ధరణ చేపట్టి పేపర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్ ప్రహ్లాద్ మాట్లాడుతూ ములుగును అన్నిరంగాల్లో అభివద్ధి చేస్తామన్న పాలకులు అథోగతి పాలు చేశారన్నారు. మా నాన్న మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ చేసిన అభివద్ధి తప్ప బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు ఒరగబెట్టిందేమీ లేదన్నారు.గిరిజనులు, గిరిజనేతరుల అభివ%--%ద్ధికి అండగా ఉంటానని, తన చివరి శ్వాస వరకు పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడతానని డాక్టర్ ప్రహ్లాద్ స్పష్టం చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు రాబోతోందని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఒకటవ నంబరులో ఉన్న కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ప్రహ్లాద్ కోరారు. ఈ సందర్భంగా సుమారు 30వేల మంది సభకు హాజరై సక్సెస్ చేశారు.

# బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



సంగెం: నవంబర్ 26,మేజర్ న్యూస్ ( సూర్య):భారతీయ జనతా పార్టీ నార్లవాయి గ్రామ బూత్ నెం206 బూత్ అధ్యక్షులు లక్క శ్రీనివాస్, బూతు ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజమౌళి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ గెలుపు కోసం వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొలుగూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కష్టపడి బిజెపి ని గెలిపించాలని కోరారు. పేద ప్రజల కోసం తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే రైతులకు వరి ధాన్యాలకు రూ.3,100, ఆడపిల్లలకు 250000 రెండు లక్షల రూపాయలు, ప్రతి కుటుంబానికి 10 లక్షల ఉచిత వైద్యం, ఉచిత విద్య, ఒక ఇంటిలో ఇద్దరికీ పెన్షన్, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశం పెడతామని నరేంద్ర మోడీ ఇటీవలే ప్రకటించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ముఖ్యమంత్రిని చేస్తాం ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో యువమోర్చ జిల్లా కార్యదర్శి కాగితాల నరేష్ శర్మ, యువమోర్చ సంగెం మండల అధ్యక్షులు అవనిగంటి సతీష, బూత్ ఉపాధ్యక్షులు చిలపాక రాజు,చిర్ర పరమేశ్వర్ , మొలుగూరి మొగిలి, సారయ్య, సంజీవ, తాడెం సూరయ్య, శ్రీను, మెట్టిపెల్లి రామస్వామి, కట్టయ్య, ఐలయ్య ,పసుల సాంబయ్య, అశోక్ ,తాడెం పరమెష్ ,నర్సయ్య , ఐలయ్య, వి గుంటుక సదయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# కొండపైకి వెంకన్న ప్రత్యేక రథం

**ఘనంగా స్వామివారి కల్యాణం**
**వెలిగిన గండ దీపంలి**
**ప్రారంభమైన బుగులోని జాతర**





భూపాలపల్లి రూరల్ (రేగొండ) నవంబర్ 26 మేజర్ న్యూస్ సూర్య : ప్రకృతి రమణీయతకు కార్తీక కాంతులు తోడయ్యాయి

బుగులోని వెంకన్న జాతర ప్రారంభమైంది

భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి శివారు లో ఏటా కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని వెంకటేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. భక్తుల కొంగుబంగారంగా విరజిల్లుతున్న బగులోని వెంకటేశ్వర స్వామి ఆదివారం ప్రత్యేక పల్లకి సేవలో గుట్టపైకి చేరారు. గుట్ట కింద ఉన్న ఇప్ప చెట్టు చుట్టూ తిరిగి గుట్టకు చేరడంతో జాతర ప్రారంభమైంది. వంశీయ అర్చకుడు కురుమాచలం వెంకటేశ్వర్లు ఇంట్లో కొలువైన స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. గత ఏడాది తిరుమలగిరి గ్రామస్తులైన మచ్చిక రాజా గౌడ్, గ్రామానికి చెందిన కొంతమంది భక్తులు సొంత డబ్బులతో స్వామివారికి ఊరేగింపు కోసం ప్రత్యేక రథాన్ని తయారు చేయించారు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఈ రథంలో డప్పు చప్పుళ్ళు మేళతాళాలు కోలాటాల నడుమ ఊరేగింపుగా జాతర ప్రాంగణానికి తరలించారు. ఊరేగింపుగా వెళుతున్న స్వామివారికి భక్తులు అడుగడుగునా మంగళహారతులతో కొబ్బరికాయలు కొట్టి నీరాజనాలు పలికారు. సాయంత్రం గుట్ట కింద ఉన్న శివాలయం ప్రాంగణంలో అలివేలుమంగ, పద్మావతి లతో స్వామివారి వివాహ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవాన్ని చూడడానికి మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం సతీసమేతంగా స్వామి వారిని కొండ సొరికలో నేరసిన ప్రాంతానికి చేర్చారు. స్వామి వారి రాకతో గుట్ట పైన ఉన్న గండ దీపాన్ని వెలిగించారు. దీంతో ప్రకృతి రమణీయత ఉట్టిపడే గుట్టలకు కార్తీక పౌర్ణమి కాంతులు అలుముకు ఉన్నాయి. పచ్చని ప్రకృతి పౌర్ణమి కాంతులు, విద్యుత్ వెలుగుల నడుమ బుగులోని కొండలు, భక్తులను అలరించేందుకు సిద్ధమయ్యాయి. జాతరలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జాతర కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ తెలిపారు. రేగొండ ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి ఊరేగింపులో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్ల రాణి మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి గంట గోపాల్, మాజీ జాతర చైర్మన్ కడారి జనార్ధన్, పిఎసిఎస్ డైరెక్టర్ చల్లగురుగుల సుదర్శన్, నాయకులు మండల తిరుపతి, సుంకరి మనోహర్, సత్యం, గొపు రామ్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

జాతరలో మద్యం నిషేధం

ఎన్నికల కోడ్ ఉన్నందున జాతరలో మద్యం అమ్మ రాదని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతర ప్రాంగణంలో, అటవీ ప్రాంతంలో మద్యం అమ్మిన, గుంపులు గుంపులుగా మద్యం సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు, భక్తులు పోలీసులకు సహకరించాలని అన్నారు.

# బిఆర్ఎస్ సర్కారులో మైనారిటీలకు పెద్దపీట

**-ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్...**

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 26 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ తూర్పు నియోజకవర్గం 40డివిజన్లో మైనారిటీ నాయకులు మమ్మద్ సాదిక్ ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన సమయం మసూద్ పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన మైనారిటీల సమావేశానికి ఎమ్మెల్యే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ గొప్పగా అభివృద్ధి చెందుతుందని మైనారిటీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని ఎమ్మెల్యే అన్నారు.మైనారిటీల అభ్యున్నతే ధ్యేయంగా షాదీ ముబారక్ మైనార్టీ బంధు పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్ని వర్గాలకు అండగా ఉండాలని రైతు బంధు రైతు బీమా ఆసరా కెసిఆర్ కిట్ ఇలా గొప్ప పథకాలు కేసీఆర్ అందిస్తున్నారుఇమామ్ మౌజం కనీస వేతనం,రంజాన్ కానుక, మసీదులు దర్గాలు జెండా గద్దెలు అభివృద్ధి ఇలా నియోజకవర్గాన గొప్పగా మైనారిటీల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది మైనారిటీ బిడ్డలు గొప్పగా చదువుకోవాలని మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడం జరిగింది ఒక్కో విద్యార్థికి 1,20,000 వెచ్చించి నాణ్యమైన విద్యా మంచి భోజనం అందిస్తున్నారు.ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులు మైనారిటీలను అవమానించారు ఇష్టానుసారంగా దుర్భాషలాడారు.అట్లాంటి వాళ్ళు నేడు ఓట్లు అడగడానికి వస్తున్నారు మీరే ఆలోచించండి.నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నూతన బస్ స్టేషన్ రింగ్



రోడ్డు నాకు ఇచ్చిన 5ఏండ్లలో రెండు సంవత్సరాలు కరోనాలో పోయిన మూడు సంవత్సరాలలో ఇంత ప్రగతిని సాధించాను.ఆరోగ్యం బాగాలేక హైదరాబాద్ పోవాల్సి వచ్చే రోజుల నుండి నేడు వరంగల్ లో 24 అంతస్థుల హాస్పిటల్ నిర్మించుకొని ఇక్కడే మెరుగైన వైద్యం అందెలా ఏర్పాట్లు జరుగుతున్నాయి

పోయిన 5ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ అభ్యర్థి మైనార్టీల అభివృద్ధికి ఏమాత్రం సహకరించలేదు ఇక్కడ ప్రజలను వదిలిపెట్టి వెళ్లి పరకాలలో వరంగల్ తూర్పు అత్తగారిల్లని పరకాల అవగారిల్లని మాట్లాడి వరంగల్ తూర్పు వెళ్ళే తప్పు చేశాను అని మన ప్రజలను కించపరిచే విధంగా మాట్లాడారుఅట్లాంటి వాళ్లకు మనం ఓటు ఎందుకు వేయాలి కాంగ్రెస్ హయాంలో బాబ్రీ మసీద్ కూల్చివేత జరిగింది ఇట్లాంటి వాళ్లను మైనారిటీలు ఎలా నమ్ముతారనుకుంటున్నారు

కాంగ్రెస్ అభ్యర్థికి రౌడీయిజం గుండాయిజం మీద ఉన్న శ్రద్ధ వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి మీద లేదు నిరుపేదలైన మైనారిటీలకు ఎన్నికల అనంతరం డబల్ బెడ్ రూమ్ గృహలక్ష్మి మైనారిటీ బందు అందిస్తా%శీ%మన నిరుపేదలను ఆదుకోవడానికి కేసీఆర్ ఎన్నికల అనంతరం 400వందలకే గ్యాస్ సిలిండర్,18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు సౌభాగ్యాలక్ష్మి నెలకు 3వేల భృతి,ముసలవ్వలకు ఆసరా 2వేల నుండి 5వేలకు పెంపు, వికలాంగులకు 4వేల నుండి 6వేలకు పెంపు,రైతు బంధు సహాయం 16వేలు,ఆరోగ్య శ్రీ ద్వారా 15లక్షల వరకు వైద్యం చేసుకునే వెసులుబాటు,ప్రతి ఒక్కరికి 5లక్షల బీమా సదుపాయం,ప్రతి ఇంటికి సన్న బియ్యం అందిస్తాం.నన్ను ఆశీర్వదించడానికి ఇంత పెద్ద ఎత్తున విచ్చేసిన మైనారిటీ సోదరసోదరిమణులకు ధన్యవాదాలు ఇదే పట్టుదలతో నవంబర్ 30న కారు గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి

తదనంతరం 40వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సాదిక్,కార్పొరేటర్ మరుపల్ల రవి,డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ ఆధ్వర్యంలో కలిల్ మరియు వారి బృందం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో డిప్యుటి మేయర్ రిజ్వానా శమిమ్ మసూద్,ఖాదీ బోర్డ్ చెర్మన్,కార్పొరేటర్ మరుపల్ల రవి,డివిజన్ ఎన్నికల ఇంచార్జ్ ఓగిలిశెట్టి అనిల్,డివిజన్ అధ్యక్షులు పూజరి విజయ్,జబ్బార్, మహ్మద్ ఖాన్,మున్నా భాయ్, నవాజ్, వాజిద్,అహ్మద్, అశ్వక్,యూనస్, జావిద్,మౌలానా ,కోమరెల్లి, మహమ్మద్ నదీమ్, ముఖ్య నాయకులు మైనారిటీ పెద్దలు,మైనారిటీ నాయకులు హాజరయ్యారు.



## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ శ్రేణులు

**ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీపాది సతీష్**



వర్దన్నపేట నవంబర్ మేజర్ న్యూస్ (సూర్య )

వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల, ఇల్లంద గ్రామలలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీపాది సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల కరపత్రంలు పట్టుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీపాది సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు పేద ప్రజల అభివృద్ధికి దోహదపడతాయని ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ప్రచారం నిర్వహించామని తెలిపారు.గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరురి రమేష్ పేద ప్రజల భూములు లాక్కుంటూ ఎదురు తిరిగిన రైతులను కేసులపాలు చేస్తూ ల్యాండ్ మాఫియా ఇసుక మాఫియా చేస్తూ 100 ల ఎకరాలు సంపాదించాడు కానీ నియోజవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లో ఏ ఊరిలో కూడా లబ్ధిదారులకు కేటాయించలేదని, దళితులకు మూడెకరాలు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరూరుని సాగనంపి చేతి గుర్తుకు ఓటు వేసి కే ఆర్ నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గుజ్జా రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మైనార్టీ సెల్ విభాగం అధ్యక్షులు ఎండి అక్బర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్,కట్ట వెంకటయ్య, మిట్టపల్లి వెంకన్న , చెవ్వాళ్ళ బొందయ్య, చెవ్వాళ్ళ బిక్షపతి, రమేష్, బండారి వెంకన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల టీములు చర్యలు తీసుకోవాలి

**ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝా**

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 26 (మేజర్ న్యూస్)

జిల్లాలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల టీములు చర్యలు తీసుకోవాలని ములుగు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గం ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా అన్ని నోడల్ టీం సభ్యులు ఎన్నికల నిబంధనల ప్రకారం పనిచేయాలన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని త్రాగునీరు, టాయిలెట్, మంచి వెలుగు, కరెంట్ సౌకర్యం, దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు, దివ్యాంగుల సహాయార్థం అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, నూతన ఓటర్లకు ఓటు వేసే ప్రక్రియ సులభంగా అర్థమయ్యే విధంగా ఓటర్ హెల్ప్ డేస్ ఏర్పాటు, ఈవీఎం వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద తప్పనిసరిగా దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికలలో విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘున, అక్రమ డబ్బు మద్యం పంపిణీ, ఇతర ఉల్లంఘునలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చుని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వీడియో, ఆడియో లకు ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. ములుగు నియోజకవర్గ ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝా మొబైల్ నంబర్ 85002 75785 కు సంప్రదించవచ్చని, ఫిర్యాదులు చేయవచ్చని ఆ ప్రకటన లో పేర్కొన్నారు.